# అసమర్థుని ఆత్మకథ

'నీకు యీపాటికి పెళ్లి అయిపోయి వుంటుందనుకున్నా.'

'నీకు తెలియకుండా ఎట్లా అవుతుందనుకున్నావ్!'

'నాకు తెలియాలని ఎక్కడుంది'

'నీకు ఉత్తరమైనా రాయకుండా చేసుకుంటా ననుకున్నావా?'

'ఏమో!...ఎప్పుడో నిశ్చితార్థం అయిన సంబంధానికి, ఇంతవరకూ పెళ్లికాకుండా వుంటుందని ఎట్లా అనుకుంటా?'

'కనీసం శుభలేఖ అయినా వచ్చేదిగా.'

'ఏమో! గుర్తుండి వుంటానో! వుండనో'

'నీవు మరిచి పోతావేమో కాని, నే నెప్పుడూ మరిచిపోలేను'

ఆ నాడు ఇంతవరకూ జరిగిన సంభాషణ యింకా గుర్తుంది.

ఎదురుగుండా పసుపు పూసిన, సువర్ణాక్షరాలు గల 'శుభలేఖ' తళ తళా మెరుస్తోంది. శుభలేఖలో "శాంత" అనే రెండక్షరాలూ హృదయంలో ఏదో చెప్పలేని బాధని వేళ్లు పెట్టి కెలుకుతున్నాయి.

"శాంత"

నేటి నా ఇరవై యేళ్లి జీవితంలో, నా జీవితంతో సౌఖ్యం కలిగించుకున్న వ్యక్తుల్లో అర్థం చేసుకోలేక విడిచిన ఏకైక వ్యక్తి 'శాంత.'

హృదయమున్న వాడెవడూ శాంతలాటి వ్యక్తిని మరిచిపోలేడు. నేనూ ఆమె జ్ఞాపకాన్నుంచి తప్పించుకోలేకపోయా.

* * *

నీలాల నింగిలో మబ్బు ముంగురులు పారాడాయి. శరత్కాల జలదాల మాటున శశి బింబం దోబూచులాడింది. ఆమె సన్నని కంఠంలో వీణారావం స్పందించింది. మెల్లగా ఏదో పాడుతోంది ఆమె.

గిరి శిఖరం నుంచి క్రిందికి దూకే సెలయేరులా, చాలా మధురంగా వుందిపాట.

ఆమె ముంగురులను ముఖం మీద నుంచి, సన్నని వ్రేళ్లతో వెనక్కి తోసుకుంటూ నా కళ్లలోకి చూసింది. ఆమె చూపులు. అట్లా ఎంతసేపు నిలిచాయో! చివరికి నేనే నా ముఖాన్ని క్రిందికి దించుకున్నా.

ఆమె ప్రశాంతంగా ప్రకృతిని చూస్తూ, మధ్య మధ్య నావంక చూడటం మొదలు పెట్టింది. నాలో ఏవో భావాలు నోటి దాకా వచ్చి, ఆగిపోయాయి.

ఇంతలో 'బుజ్జిగాడు' వచ్చాడు 'అక్కయ్యా! అమ్మ పిలుస్తోంద'ని. శాంత లేచింది. ఒక్కసారి నావంక చూచి, కళ్లు నేలకి దించి, అడుగుల్లో అడుగులు వేసుకుంటూ బయలుదేరింది.

ఆమె అవతలికి వెళ్లింది నాలో అంత వరకూ పాతరలాడుతున్న భావాలు, ఒక్కసారిగా బయటికి పొంగాయి. కాని అప్పటికే శాంత వెళ్ళిపోయింది.

## కోకా బాలకృష్ణారావు

రాత్రి మామయ్య చెప్పాడు భోజనాల దగ్గిర 'సంబంధం ఖాయం చేసుకొచ్చా'నని.

'అంతకట్నానికే ఒప్పుకున్నారా?' అంది అత్తయ్య ఆదుర్దాగా.

'ఆఁ...ఒప్పుకోకేం చేస్తారు? మన అమ్మాయిలాటి అమ్మాయి వాళ్ళకి తలక్రిందులుగా తపస్సు చేసినా దొరుకుతుందా?'

భోజనాలు పూర్తయ్యాయి.

మసక వెన్నెల్లో అరుబయటకూర్చున్న మామయ్యతో 'మామయ్యా! ఈ బేరం యిప్పుడప్పుడే తెగేట్టులేదు. రెండురోజులాలస్యమైతే అయింది. ఎట్లాగో నువ్వే ఫైసలు చేసేయి. నే రేపు వెళ్ళిపోతా' అని అరుగుమీద నాకోసం వేసిన పక్కమీద పడుకున్నా.

కొంచెంసేపటికి అత్తయ్య పని పూర్తిచేసికొని, వక్కాకులు నములుతూ మామయ్య మంచం దగ్గిరికివచ్చి 'అమ్మాయ్ శాంతా! తలుపేసుకో' అంది చాప పరుస్తూ.

తెల్లవారింది. నే కళ్ళు తెరిచేటప్పటికి, ఎండపొడ నా పక్కమీద పడుతోంది లేచి పడిమంచంమీద కూర్చున్నా. అరుగు చివరగా ముఖం కడుక్కోటానికి పెట్టివున్న చెంబూ నీళ్లూ కనిపించాయి. మాట్లాడకుండా కార్యక్రమంలోకి దిగా.

కాఫీ త్రాగింతర్వాత కొంచెం సేపాగి అత్తయ్యిచ్చిన తువాలు కట్టుకొని స్నానానికి 'బాత్ రూమ్'లో ప్రవేశించా.

అక్కడ నీళ్ళుతోలుపుతోంది శాంత.

'శాంతా! నీకెందుకీకష్టం. నే తోలుపుకుంటాలే'

'ఇందులో కష్టమేముంది. అయినా ఆడదాన్ని నేవుండగా నీవు తోలుపుకోవలసిన ఖర్మ ఏంపట్టింది'

'కాదుశాంతా! మీ అమ్మ ఒక్కతే వంటింట్లో పని చేసుకుంటోంది. కాస్త సాయం వెళ్ళు'

'ఏం అక్కర్లేదు. పొద్దున్నే అందరికీ నీళ్లుపోయటం నాపని. వంటపనంతా అమ్మే చూచుకుంటుంది'

'అయితే యీలోపల మిగతా వాళ్ళ పని కానీ'

'నాన్న స్నానంచేసి వెళ్ళాడు. ఇక బుజ్జిగాడు, మణి, శశి మిగిలారు చంటిదానికి అమ్మేపోస్తుంది ముందు నువ్వు త్వరగా కానిస్తే, మిగతా వాళ్లపని నే చూసుకుంటా' అంటూ శాంత దబదబా నా ఒంటిమీద రెండు చెంబులనీళ్ళు దిమ్మరించింది.

ఎంత సరిపెట్టుకుందా మనుకున్నా యీ కృతకమైన వాతావరణంలో నేను ఒక్క క్షణంకూడా యిమడలేకపోతున్నా.

మామయ్య ఎప్పుడూ చాలా ముభావంగా వుంటాడు. అత్తయ్యకి ఎప్పుడూ వంటిల్లే ప్రపంచం. మనోభావాల్లో, మనతల్లో కూడా పరివర్తన కలుగుతుందనటానికి మామయ్య మనసొక ప్రబలనిదర్శనం.

ఆ యింట్లో అందరికీ తామొక గొప్ప కుటుంబానికి చెందిన వాళ్ళమనే అహంభావం కనిపిస్తూవుంటుంది. నే నేదో ఒకపని పెట్టుకొని, చుట్టంమాపుగా వచ్చినవాడిని. నా చుట్టుపక్కలవున్న భయంకర వాతావరణాన్ని, విషహాసాల్ని, కపటప్రేమని, పసిహృదయాల్ని, ఒంటరితనాన్ని, ఛేదించుకొని నాలోకి ప్రశాంతంగా చూడగలిగేది ఒక్క శాంత మాత్రమే. ఆ వ్యక్తి అంటూ అక్కడ లేకపోతే నేను అసలక్కడ అంత సేపు వుండగలిగే వాడిని కానేకాను!


## దాంపత్య రహస్యములు

ఇది పటములతో 284 పుటలు గలది. వెల రు 2/- కామకళా లేక కోకోక్కకము. పటములతో వెల రు. 1/- పోష్టుఖర్చు ప్రత్యేకం. D S. మిత్ర & కో., 26 (BEAT) బీటు, సాకారుపేట, మద్రాసు-1.

భోజనాలయ్యాయి. నా బట్టలు సర్దుకోవటం మొదలు పెట్టా. కాంత వచ్చింది గదిలోకి.

'నే సర్దుతా లేబావా!' అంది చొక్కా తీసి మడత పెడుతూ.

'ఎందుకులే కాంతా! నే పెట్టుకుంటా!'

'అదే నీకు పొద్దున కూడా చెప్పింది. మళ్ళీ మొదటి కొచ్చావ్ చాల్చాల్లే కూచో' అని నా చేతులో బట్టలు లాక్కుంది కాంత.

నే నేం చేయలేక పోయాను.

కాంత ఏ పనిలోనైనా కల్పించుకుంటే, నా జోక్యం అందులో ఏ మాత్రం వుండనివ్వదు. కాంత ఆజాపనతో నాలో ఏదో దౌర్బల్యం బయలు దేరుతుంది. వెంటనే ఆ పనినుంచి వెనక్కి తగ్గుతా.

'అయితే వెళ్ళిపోతావా బావా?'

'ఊ'

'మా ఇంట్లో రెండు రోజులైనా వుండకూడదు గాబోలు.'

'పరిసితులు నీకు తెలుసు కాంతా.'

'ఉత్తరాలైనా రాస్తూ వుంటావా.'

'రెండు చేతులు తలిస్తేకాని, చప్పట్లు చరవటానికి వీలులేదు కాంతా.'

'పోనీ-జవాబైనా యిస్తావా,'

'తప్పకుండా'

'మళ్ళీ ఎన్నాళ్ళకి రావటం?'

'ఏమో!'

'మా గడప దాటితే, మళ్ళీ మేం గుర్తుంటామా?'

'అదే సరిగ్గా నేను అనుకుంటూ.'

'నా సంగతి అందరికంటే నీకే బాగా తెలుసు బావా.'

'తెలుసు... కానీ... వెళతా కాంతా!'

గదిలోంచి బయటికివచ్చా అత్తయ్య వంటింటో ఏదో పని చేసుకుంటోంది. మామయ్య వాకిట్లో అరుగుమీద పడుకున్నాడు.

'వెళుతున్నా నత్తయ్యా.'

'మంచిది నాయనా! అమ్మనీ వాళ్ళనీ అడిగానని చెప్పు-వచ్చిన వాడివి, రెండు రోజులైనా వుండకుండా పోతుంటివి—పెళ్లికి తప్పకుండా రండి నాయనా!' అని యింకా ఏమో చెప్పబోయింది. నేను అక్కడ నించోలేదు

వాకిట్లో, మామయ్య మందంమీద ఇటూ అటూ పొర్లుతున్నాడు.

'వెళుతున్నా మామయ్యా' అన్నా.

'ఊ...' అని మాత్రం అని ఆయన అటు పొర్లాడు.

రోడ్డుమీద చకచకా నడవటం మొదలు పెట్టిన నాకు, దొడ్డిగుమ్మం ధగ్గర నించున్న కాంత మాత్రం కనిపించింది పాటాత్తుగా.

* * *

'ఏం చేసుకొచ్చావ్ వ్యవహారం' అంది అమ్మ

'అక్కడ పలికే నాథుడు లేడు. నన్నేం చేయమంటావ్. మాట్లాడకుండా వెనక్కి తిరిగి వచ్చా' అన్నా కసిగా.

'నిన్నే పనికి పంపినా యింతేరా నాయనా! ఇట్లాగైతే ముందు ముందు ఎట్లా నెగుల్తావురా!'

'చాలే యింకనోద. వడ్డించు' అని దొడ్లోకి పోయా కాళ్లు కడుక్కోటానికి.

* * *

మామయ్య ఆవూళ్ళో హైస్కూలు అసిస్టెంటు. వచ్చే జీతం కాక పైన 'ప్రైవేట్లు' చెప్పి ఒక వందరూపాయలదాకా సంపాయిస్తాడు. పదేళ్ళ నుంచి ఉద్యోగం చేస్తున్నాడేమో, బాగా గడించాడు.

అత్తయ్య స్వయానా మా నాన్న చెల్లెలు. అత్తయ్యని బట్టి మామయ్య

నే చదువుకుంటున్నంత కాలం మా కుటుంబం ఆ వూళ్ళోనే వుంది. స్వగ్రామమని చెప్పుకునే ఆవూరికీ, మాకూ, మా నాన్న చావుతో ఋణంతీరిపోయింది. తత్ఫలితంగా పొట్టచేత్తో పట్టుకొని వచ్చిన నేను అమ్మతో యీ వూళ్ళో ఒక చిన్న యింట్లో వుంటున్నా.

మా వూళ్ళో మా తాలూకు ఆస్తి ఒక యిల్లు మాత్రం వుంది. ఇక ఆ వూరికి వెళ్ళి కాపరం చేసేది ఎట్లాగూ లేదు కాబట్టి అది కాస్తా అమ్ముకొద్దామని బయలు దేరా. వెళ్ళిన పని కాలేదు. ఎంతసేపటికీ బేరం వాన వేస్తారు కాని, తెగనీయరు. మళ్ళీ మాట్లాడితే మన అవసరం బేరం వెయ్యి రూపాయలకంటె పలకలేదు. నాకు విసుగెత్తింది.

పైగా ఆ యింట్లో అందరూ బంధువులే అయినా పరిస్థితులలో మాత్రం చాలా మార్పు వచ్చింది. ఆ యింట్లో హృదయం విప్పి మాట్లాడేది ఒక్క కాంతమాత్రమే. మా ఇద్దరిలో చిన్నప్పట్నుంచి ఆత్మీయత అలముకుంది పరస్పరంగా.

పరిస్థితులను బట్టి వాతావరణం మారింది. మా నాన్న బతికుండి, సంపాయించిన రోజుల్లో మామయ్యా వాళ్లకీ మాకూ మధ్య కొంత రాకపోకలు వుండేవి — అత్తయ్య వట్టి అమాయకురాలు. మామయ్య గీచిన గీటు దాటేశక్తి ఆమెకు లేదు

చుట్టు ప్రక్కల వాళ్ళు అనుకున్నారు మా రెండు కుటుంబాల మధ్య బంధుత్వం యింకా దృఢతరమౌతుందని. దానికి ఆధారాలు లేవు.

* * *

ఎవరి కన్నబిడ్డలసుఖం వాళ్లు ఎందుకు కోరరు? అమ్మ నా సుఖాన్ని గురించి ఎన్నో ఆలోచనలు చేసేది ఆఫీసు జీవితంలో అనుక్షణం విసుగెత్తే నేను జీవితంమీద ఒక విధమైన నిరాశ పెంచుకున్నాను నాకు తెలియకుండానే నేను ఎప్పుడూ యింట్లో చిఱ్ఱుబుఱ్ఱు మనేవాణ్ని. అమ్మ అన్నిటికీ సహించేదిఓపికగా. ఒక్కొక్కప్పుడనుకు నేవాణ్ని 'అమ్మ ఎంత శాంతిమూర్తి' అని.


అమ్మ నాకు పెండ్లి చేయాలని చాలా ప్రయత్నిస్తుంది. నా మనః ప్రవృత్తి ఆమెకి అర్థం కాదు. క్షణక్షణం మారుతూండే నా మనస్సులోనించి వచ్చేమాటలు ఆమెకి పరస్పర విరుద్ధంగా కనిపిస్తాయి నన్ను అర్థం చేసుకోవటం ఆమెకి చాతకాదు.

నన్ను నేను విమర్శించుకున్న రోజులు చాలా అరుదు- అట్లా చేసిన రోజున నా ప్రవర్తన నాకే అర్థం లేనిదిగా కనిపిస్తుంది.

(54-వ పేజీ చూడండి)


# ఋతుక్రమం ఆలస్యమైతే

విచారపడవద్దు పేరొందిన దేవి పిల్సు వాడండి. ఇండియాలోను, విదేశాలలోను ఈ పిల్సు వాడిన వారు అయాచితంగా అనేక యోగ్యతా పత్రములను పంపియున్నారు.




సూచనలు: "దేవిపిల్సు", ముఖ్యంగా ఆలస్యమైనా, క్రమంగా కాకపోయినా, బాధతో కూడిన, లేక ఆగిపోయిన బహిష్టు మరియు అమెనోరియా, డిస్‌మెనోరియా, ల్యూకోరియా మొదలైన అన్నిటికీ దేవీపిల్సు బాగుగా గుణం ఇచ్చును ఖరీదు: పూర్తికోర్సు 28 బిళ్ళలు రు 11/-సగం కోర్సు 14 మాత్రలు రు. 6-8-0 (వి.పి.పి. అదనం) ప్రతిచోటా దొరకును లేదా దిగువ అడ్రెసు నుండి తెప్పించుకొనండి.

**SEENU & CO.,** 28-K, Thandavaraya Gramani st, Madras-21.

తంతి: "ORCAS" (స్థాపితం: 1946) ఫోను: 55357.

బ్రాంచి: సింగపూరు - 8. ఏజంటు: సిలోన్ & తాయిలాండ్

వ్యాపార వివరములకు వ్రాయండి.

Advt. Permitted under G. O. Ms. No. 1121, Health.

# ★ సరికి సరి ★

వచ్చాడు. మామూలుగ అందరి లాగునే అలసటగా ఉండటంచూచి "ఏం నాయనా! కొంచెం దాహం పుచ్చుకుంటావా!" అంది. "లేదమ్మా! భోజనమే చేస్తాను" అన్నాడు వీర్రాజు. "కొంచెం ఆలస్యం ఉంది నాయనా. పొయ్యిమీద కూరఉంది. దిగ్గానే పెడతాను" అంది. అమిత దాహంగా ఉంది వీర్రాజుకు. మరేం చేస్తాడు? కొంచెం గంజినీళ్లు పుచ్చుకున్నాడు. అతిదాహంగా ఉన్న వాళ్ళకు ఆ త్రాగేది కొంచెం ఉప్పగాఉంటే మరీ రుచిస్తుంది సంతృప్తిపడినట్లు ముఖం పెట్టగానే రావయ్యమ్మ మరింత పోసింది. ఆలాగే వీర్రాజుతో ఉన్న వాళ్లంతా త్రాగేరు. ఎవరెవరు ఎందుకు వచ్చారో ఏ ఊరో యిత్యాది ప్రశ్నలతో కాలయాపన చేసేవాళ్ళువారు. వీర్రాజు ప్రక్కవాడిని అడిగాడు "ఏమండీ! ఈ గంజినీళ్లకూడ డబ్బు పుచ్చుకుంటుందా?" అని. "అబ్బే!" అని తల అడ్డుగా తిప్పాడతను ఇంతలో భోజనాలకు రమ్మని కేకవచ్చింది. అందరూ వచ్చారు గాని వీర్రాజు రాలేదు. రావయ్యమ్మ వచ్చి రమ్మంది. "చూడమ్మా! నాకు తెలియకడుగుతాను. యిందాక పోసిన గంజికూడ డబ్బు పుచ్చుకుంటావా?" అన్నాడు.

"అదేమిటి నాయనా! అలా గడుగుతున్నావు. ఏదో దాహంకని యిచ్చాను కదా, దానికెందుకు? యిప్పుడెందుకది రా నాయనా" అంది. "అయితే మరి నాకు భోజనం పెట్టావద్దు;నీకు నేను 0-4-0 యివ్వావొద్దు, నా ఆకలితీరి పోయింది. నేపోతాను" అని లేవపోయాడు. రావయ్యమ్మ నీరైపోయింది. అప్పుడు భోజనాలకు వచ్చేవాళ్ళంతా గుమిగూడారు. "చూశారయ్యా! భోజనానికని వచ్చి, మరి చెయ్యనంటాడు. మరదంతా నేను నష్టపోవటమేనా! నువ్వు తినూ-మానూ, 0-4 0 యిచ్చివెళ్లు" అంది రావయ్యమ్మ గట్టిగా. అప్పుడు వీర్రాజు ముందుకొచ్చి "చూశారయ్యా! ఆమె మోసం. రాగానే కడుపు నిండేట్లు గంజిపోసింది. యిప్పుడు ఏం తినగలం? ముందు గంజినీళ్లు బాగా త్రాగితే, యిక మనం తిన్న అన్నం తక్కువవుతుందని మోసంతో యిలా గంజినీళ్ళు బలవంతాన పోస్తూంది. మీలో ఎవరయినా చెప్పండి. మీరు పూర్తిగ భోజనం చేయగలరా? అంచేత 0-4-0 యివ్వటం శుద్ధ దండుగ. నిజంగా ఈ భోజనానికి 0-2-0 యివ్వాలి. యిప్పుడర్థమయ్యిందా, ఈమె ఎందుకు ముందుగ మంచిమాటలతో బలవంతాన గంజినీళ్లు త్రాగిస్తుందో?" అన్నాడు ఆవేశంగా. అంతా విన్నారు. "0-2-0 అయితే భోజనం చేస్తాం. అప్పుడే మా కడుపంతా గంజితో నిండిపోయింది. యింకేం తింటాం. 0-2-0 అయితే సరే, లేకపోతేమేం తినం" అని అంతా వచ్చేశారు. రావయ్యమ్మ మోసం బయలుపడగానే బిక్కముఖం వేసింది. నీరసంగా "రండి" అంది ఒప్పుకున్నట్లు. లేకపోతే ఎలా? చేసిన వంటకం అంతా దండుగ. వృథా. అంతా భోజనంగా చేస్తూ వీర్రాజును మెచ్చుకున్నారు. రావయ్యమ్మను బాగా ఆడిపోశారు. దాంతో రావయ్యమ్మ దుర్బుద్ధి పోయింది అప్పటినుండి యథాప్రకారంగా వంటకం చేసేదిగాని, గంజినీళ్లు అడిగినా యిచ్చేది కాదు. చూశారా! రావయ్యమ్మకు తగిన వీర్రాజు రాబట్టిగాని, లేకపోతే యింక అన్యాయార్జితం కూడబెట్టేదిగా! ★

## అసమర్థుని ఆత్మకథ

(11-వ పేజీ తరువాయి)

అప్పుడిలా అమ్మని కేకలేసినప్పుడు, ఆమె కళ్లనీళ్లు పెట్టుకున్నప్పుడు, నాకంత బాధ అనిపించదు. ఆత్మ విమర్శ చేసుకునే క్షణంలో అమ్మని తలుచుకున్నప్పుడు, నేనొక పశువు ననిపిస్తుంది నాకు. అట్లా అనుకోవటమే అమ్మకి ఒక విధంగా క్షమాపణ చెప్పుకోవటం అనుకుంటా.

అమ్మ ఏవో సంబంధాలు వ్రాసి వస్తుంది. ఆమెని పంపించేటప్పుడు నాకు ఏ భావమూ వుండదు. సాయంత్రం ఏ పార్కులోనో కూర్చొని. ఆలోచిస్తా. నాకే నవ్వువస్తుంది. నా జీవితమెంత? నా జీతమెంత? ఒక వ్యక్తిని అదనంగా పోషించగల బాధ్యత వహించగల శక్తి నాకు వుందా? లోకంలో దారిద్ర్యంతో కుమిలిపోతున్న ఎంతమందిని చూడటం లేదు? నా సంపాదనా, నా పరిస్థితులు తలుచుకునేటప్పటికి, నా జీవితం మీద నాకే రోత పుడుతుంది ఈ ఊబిలోకి అన్యాయంగా యింకొక వ్యక్తిని దించి, భావి జీవితాన్ని గురించి మధురమైన కలలు కనే ఆ వ్యక్తి జీవితానికి తీవ్రా ఘాతం కలిగించటం నాపట్ల రాక్షసత్వంగా కనిపిస్తుంది. మనస్సులో ఒక నిశ్చయానికి వస్తా. పెండ్లి సంబంధాలు చూచి వచ్చిన అమ్మకూ నాకూ యిదే సంభాషణ

చివరికి అమ్మ విసిగి 'నీ మనస్సుకి నిలకడ లేదు. నీకు జీవితంలో సుఖపడే విధం తెలియదు. ఒకరు చెపితే వినవు' అంటుంది నిస్సహాయంగా. అక్కడితో సంభాషణ తుంచేసి అక్కడి నుంచి లేచిపోతా.

నా యీ ఇరవై ఏళ్ళ జీవితం నుంచి నేపొందిన అనుభవం ఒక్కటే. నిరాశ. ఆశని కూడా క్రమమైన మార్గంలో, పరిమిత అవధుల్లో పెంచుకోవాలి. అట్లా కాని

## "నే చెప్పలేదూ?"

గుండె జబ్బు ఉందన్న ఒక వ్యక్తిని వైద్యుడు పరీక్ష చేశాడు. "జబ్బేమీ లేదు. నిక్షేపం వంటి గుండె. 80 ఏళ్ల వరకూ ఢోకా లేకుండా మీరు బ్రతుకుతారని ఢంకా మీద దెబ్బకొట్టి మరీ చెప్పగలను" అన్నాడు వైద్యుడు ధాటీగా.

"అయ్యో అలాగా అండీ. అయితే మరి నాకు 80 వెళ్లాయే. ఇప్పుడు సరిగ్గా 82 ఏళ్లు నాకు" అన్నాడు 'రోగి' కాస్త జంకుతో.

"ఇంకేం మరి. నే చెప్పిందేమిటి? నా మాట రైటే నన్న మాట!" అన్నాడు వైద్యుడు సగర్వంగా.

వాడు జీవితంలో మిగిలేది నిరాశ మాత్రమే.

* * *

ఒకరోజు ఎవరో వచ్చారు ఆఫీసుకి. పాపం! ఆయన నా గురించి గొప్పగా విని వుంటాడు. 'నూరు అబద్ధాలాడి ఒక పెళ్ళి చేయమని' లోకంలో సామెత. కాని నా మనసు అసత్యానికీ, అధర్మానికి ఎప్పుడూ లొంగదనేది, నా అంతరాత్మకి తెలిసిన విషయమే. ఆ మనిషిని అవతలికి తీసికెళ్లి ఉన్న పరిస్థితి యథాతథంగా చెప్పా. 'మంచిది' అంటూ ఆయన గొడుగు చంకన పెట్టుకుని తోక ఝాడించాడు. ఇట్లాటి సంబంధాలు నా చేతులలోనే రెండు మూడు పంపించా.

'ఇట్లా అయితే నీవు పెళ్ళి ఎప్పుడు చేసుకుంటావురా?' అంది అమ్మ లోకంలో, నా పెళ్ళి అంటూ జరిగింతర్వాత ఇక ప్రళయంవచ్చినా ఇబ్బందిలేదు అమ్మకి.

ఎక్కడైనా దాంపత్య విమర్శలు జరిగినప్పుడు, అమ్మ చాలా బాధపడేది నన్ను గురించి. అమ్మ తన జీవితంలో చూడాలని వాంఛించేది నా సుఖం. అది నా వివాహంలో లభ్యమౌతుందని ఆమె సంపూర్ణ విశ్వాసం.

అమ్మ చూసినవి కాక నేను కూడా పెళ్ళి సంబంధాలు కొన్ని చూశా. దానికి కారణం కూడా నాలో ఉన్న ఒకరకమైన దౌర్బల్యమే. కాని ఏవీ నచ్చవు. నేను చూడడానికి వెళ్లిన ఏ పిల్లలోనూ నాకు శాంత కనిపించదు. బహుశా నాకు పిల్ల అంటూ నచ్చటం ఈ జన్మలో జరగదేమో!

నేను ఎన్నో ఆశలు పెట్టుకున్న శాంత నాది కాదని నాకు తెలుసు. కాని నేను ఏమీ చేయలేని నిస్సహాయుడిని. నేను ఎవరినీ సుఖపెట్టటానికీ, తృప్తిపరచటానికీ పుట్టలేదు. ఒకరిని తృప్తిపరచటానికోసం నేను ఆత్మవంచన చేసుకోలేను. జీవితం అమూల్యమనే అభిప్రాయం నాకు ఎప్పుడూ లేదు. అది తృణప్రాయం. అది అమూల్యమనుకున్న రోజున, ప్రస్తుతం నే ఉన్న వాతావరణంలో ఒక క్షణం బతకలేను.

ఒక్కొక్కప్పుడు నేననుకుంటా. ఇంతగా నేను తాదాత్మ్యం పొందినా, శాంతిని నేనెంతవరకూ అర్థం చేసుకోగలిగా? ఒక్కరోజైనా శాంత నా భావాలని అర్థం చేసుకోగలిగిందా? లేకపోతే నేనొక్కనాడైనా శాంతతో మనసు విప్పి మాట్లాడానా?

నేను శాంతకి నా మనసు విప్పి చెప్పకపోయినా, నా మనసుని ఆమె పూర్తిగా చదువుకుందని నా విశ్వాసం. అట్లా అనుకోకపోతే నా ఆత్మకి తృప్తివుండదు. న్యాయానికి అంత తెలివితేటలుగల శాంతదగ్గర నేను నా సంగతి విప్పి చెప్పటం కేవలం గురువుగారి దగ్గర చేతులుకట్టుకుని పాఠం అప్పచెప్పటం లాగే ఉంటుంది.

అన్ని తెలివితేటలుగల శాంత ప్రవర్తన కూడా నాకు ఒక్కొక్కప్పుడు పెద్ద సమస్యఅయి కూర్చుంటుంది. నిజంగా శాంత నన్ను ప్రేమించిందా?...నన్ను ప్రేమిస్తే మరొకడ్ని ఎందుకు కట్టుకోవడానికి సిద్ధపడుతుంది?

ఎందుకు పడకూడదు? నేను యీరోజున ఒక దోవనపోయే పిల్లని పెండ్లి చేసుకుంటానంటే ఏమౌతుంది. నామీదే అన్ని ప్రాణాలూ పెట్టుకున్న అమ్మగతి ఎంతదుస్థితికి దిగజారుతుంది? అమ్మముఖం చూచి నేను ఆపని ఒక్కనాటికి చేయలేను. అట్లాగే శాంత కూడా వాళ్ళ నాన్నమాటకి ఎదురుచెప్పలేదని ఎందుకనుకోకూడదూ?

ఒక విధంగా పెద్దవాళ్ల గౌరవం నిలిపే శాంత పెళ్లి నాకు చాలా సంతోషమే. కాని, తనకు తానుగా శుభలేఖను స్వదస్తూరితో నాకు పంపించటానికి శాంత ఏమైనా బాధపడి వుంటుందా? అత్తయ్య మామూలుగా చెప్పటంలో ఏమీ ప్రత్యేకతలేదు.

కానీ...శాంత రాసిన శుభలేఖ శాంతిని, నాకు అందని ఏ లోకాల్లోకో తీసుకుపోయింది.

నిజంగా నాకు వివాహంవల్ల సుఖం దొరకటం అంటూ జరిగితే, అది శాంతతో వివాహంతోనే దొరుకుతుందని నా విశ్వాసం. అమ్మకి నా మనస్సులో దూరి చూసే శక్తిలేదు. ఒక వేళ చూచినా ఆమె ఏమీ చేయలేదు. అందువల్ల ఆమె ఆ ప్రయత్నం చేయకపోవటయే మంచిదనుకుంటా.

శాంత పెళ్ళికి అమ్మ వెళ్ళింది. నేను మాత్రం శెలవుదొరకలేదనే కారణం చూపించా అమ్మకి. తనచేత్తో శుభలేఖ రాయగల ధైర్యం శాంతకుంటే వుండవచ్చు కాని, శాంతని పెండ్లికూతురుగా పెండ్లి పందిట్లో చూసే ధైర్యం నాకు లేదు.

అత్తయ్యా, శాంతా నేను పెళ్లికి రానందుకు అమ్మదగ్గర చాలా వాపోయారట. అసలు నేను రాకపోయిన విషయాన్ని గురించి వాళ్ళు ప్రదర్శించిన భావాల




సర్వ గర్భాశయ వ్యాధులను పూర్తిగా పోగొట్టి ఆరోగ్యమును సంతానమును కలుగజేయును. అన్ని చోట్లదొరకును. సీసా రు. 2/8

కృష్ణా లేబరేటరీ, బెజవాడ

తెలుసుకోవాలని నే ప్రయత్నించలేదు.

*　　*　　*

కాలచక్రంలో ఐదు సంవత్సరాలు తిరిగాయి. ఈ మధ్యకాలంలో ప్రపంచంలో, మానవుల్లో, సంఘంలో, వ్యక్తుల్లో, మనసుల్లో, మమతల్లో అనేక మార్పులు కలిగాయి. కాని అమ్మకీ నాకూ మధ్య ఎట్టి మార్పూ కలుగలేదు.

అమ్మ నా సుఖంకోసం ప్రయత్నిస్తానే వుంది.

నన్ను నేను విమర్శించుకుంటూనే వున్నా—

శాంత యిప్పుడు ఇద్దరుబిడ్డల తల్లి.

నేను పాతికేళ్ళ బ్రహ్మచారిని. ★

# వింబుల్డన్ టెన్నిస్

(5- పేజీ తరువాయి)

నుండి వచ్చిన మరోయువకుడు అఖ్బరలీ. ఇతడు ఈ రంగానికి కొత్త. దక్షిణఇంగ్లాండ్ టూర్నమెంటులో గెలిచి వింబుల్డన్‌కు ప్రవేశార్హత సంపాదించుకువచ్చాడు. తొలి రౌండులో అఖ్బరలీ, బ్రిటిష్ ఆటగాడు వి. జె. కేటన్‌తో వరుసగా మూడు సెట్లూ గెలుచుకున్నాడు. (6-4, 6-3, 12 10). రెండో ఘట్టంలో ఇతడి ప్రత్యర్థి సీడెడ్ ఆటగాడు (నెం 7) కర్ట్ నీల్సన్ (డెన్మార్క్). పదిహేడేళ్ళ అఖ్బరలీ ఈ ఘట్టంలో డేనిష్ చాంపియన్ నీల్సన్‌ను, ఓడించలేకపోయినా, మొత్తానికి, ఒక సెట్ గెలుచుకోగలిగాడు. (10-8) మిగతా మూడు సెట్లూ నీల్సన్ 6-1, 6-2,6-1 తో గెలిచాడు.

పురుషుల సింగిల్స్ పోటీలలో క్వార్టర్ ఫైనల్ ఘట్టానికి వచ్చినది. ఒకే ఒక్క యూరపియన్. అతడు, స్వీడిష్ చాంపియన్ ష్మిట్. మిగతా వారిలో నలుగురు ఆస్ట్రేలియన్లు ముగ్గురు అమెరికన్లు. సెమీఫైనల్‌కు హోడ్, రోస్వాల్, అమెరికన్లు హామ్ రిచర్డ్ సన్, విక్ సీక్సాస్ తేలారు. ఇందులో నెం 1 సీడ్ హోడ్ 6-4, 6-2, 6-4 తో రిచర్డ్ సన్‌ని, ద్వితీయుడు కెన్ రోస్వాల్ 6-3, 3-6, 6.3, 6-3 7.5 తో విక్ సీక్సాస్‌ను ఓడించారు. అక్కడితో వింబుల్డన్ ఛాంపియన్‌షిప్ కోసం తొలిసారిగా హోడ్, రోస్వాల్‌లు పోటీకి నిలబడటం జరిగింది మొదటి సెట్ రోస్వాల్ 6 4 గేముతో గెలుచుకున్నాడు. ఆ తరువాత హోడ్ విజృంభించాడు. శక్తిసామర్థ్యాలు అమోఘమైన ప్రతిభ చూపించి వరుసగా మూడు సెట్లూ తద్వారా ఛాంపియన్‌షిప్ గౌరవం సంపాదించుకున్నాడు (6-2, 7-5, 6-4 )

స్త్రీల సింగిల్స్ ఛాంపియన్‌షిప్ అమెరికన్ యువతి మిస్ షెర్లీ ఫ్రై సాధించింది. 50 నిముషాలు జరిగిన పోటీలో ఈమె బ్రిటిష్ యువతి ఏంజెలా బక్స్టన్‌ను రెండుసెట్లలో (6-3, 6-1) ఓడించింది. అమెరికా యీ చాంపియన్ షిప్ 13 సార్లు సాధించింది. కాని, బ్రిటన్‌కు 1931 తరువాత నేటివరకూ, నేడూ కూడా లభ్యంకాలేదు. ఆనాటి చాంపియన్ డరోతీరౌండ్ ఈపోటీకి పత్రికా విలేఖరిగా హాజరయినది.

పురుషుల డబుల్స్‌లో చాంపియన్‌షిప్ ఆస్ట్రేలియాకే లభించింది హోడ్ రోస్వాల్ జంట 7-5, 6-2, 6-1 తో ఇటాలియన్ జంట సిరోలా, పిట్రాంజలీలను ఫైనల్‌లో ఓడించారు. కృష్ణన్, నరేష్ కుమారులు ఈ పోటీలలో మూడవ ఘట్టం వరకు వచ్చారు. అందులో అమెరికన్ జంట రిచర్డ్ సన్, విక్ సీక్సాస్‌లు 5-7 6-3, 2-6, 6-2, 6-4 తో గెలిచారు.

స్త్రీల డబుల్స్‌లో ఏంజెలాబక్స్టన్ (బ్రిటన్) ఆల్తీగిబ్సన్ (అమెరికా) కలసి ఆస్ట్రేలియన్ జంట ఫ్రైముల్లర్, సీనీలపై గెలుపొందారు (6-1, 8-6 )

మిక్స్‌డ్ డబుల్స్‌లో సీక్సాస్, మిస్ ఫ్రైలు 2-6, 6-2, 7-5 తో జి. ములాయ్, మిస్. గిబ్సన్‌లపై గెలుపొందారు. ★

# కొత్తరస్తా

(12-వ పేజీ తరువాయి)

నల్లటి చీకటి తప్ప వేరేదీ కంటికి ప్రాణేయెత్తు కంచిత్తూలేదు. ఆ చెట్టుక్రింద ఒక యెత్తుప్రదేశం చూచుక అలా కూర్చున్నాను, యాదాలాపంగా చుట్టుపట్ల నిశ్శబ్దంలో నా నిశ్శబ్దాన్ని లయం గావిస్తూ.

అంతలో ఒక శబ్దం వినిపించింది. అది ఒక వల్లని గునపంపోటు. ఆ చెట్టుయొక్క వేలుమీద ఒక నల్లని మగమనిషి వేస్తూ వున్నట్టయింది చీకట్లో నా చూపుకు. పైని పువ్వుకూడా అసలు ఎట్టిదైనా చీకట్లో నల్లగా వుంది ఎఱ్ఱనిదైనా చీకట్లో నలని మయంగా మారుతుంది కాబోలు - రెండో దెబ్బకు నామీద ఒక పువ్వు పడింది. అప్పుడు విశేషంగా చకితుణై పరకాయించి చూచాను ఆ పువ్వును...అది ఎఱ్ఱని తురాయి పువ్వు. ఆ చెట్టునుండి రక్తపుచుక్కలా అది రాలి పడింది. అది రాలడానికి కారణం ఆఘాతమే లేకుంటే వసంతంలో పూచిన తురాయి పువ్వు అంత సులాగ్గా పడదు.

"ఏమిరా? చెట్టును పడగొడుతున్నావు?" అని అడిగాను పువ్వును ఇంకా పైకి ఎత్తుతూ.

వాడు "ఈచెట్టు ఎందుకండి ఇక్కడ మనుష్యులు లేనప్పుడు?" అని అడిగాడు.

"నేను మనిషిని కానా?" అని అన్నాను.

"మీరూ మనుష్యులే? చీకటే మనిషి!" అని ఎత్తిపొడిచాడు వాడు. ఎత్తిపొడుస్తూ "లెగండి! అది ఇలా వస్తుంది." అని అన్నాడు. 'ఎవరా!' అని ఆ ప్రక్కకు చూచాను కొంచెం తొలగుతూ!

అదొక నల్లని ఆకారూపం! వాని పెళ్లాం కానోపు! కాకుంటే 'అది' అని అనివుండడు. ఏదో పేరే వ్యవహరించి యుండును. ఆమె యొక్క అసంస్కారపు తలకట్టుమీద ఒక చిన్న తట్టనెత్తుకుని వస్తూ, ఆ తట్ట వానిముందు దించుకుని "దేనిపోయి రాల్లు తట్టలోకి పెర్చ గలిగాను ఇంతసేపూ! నీవు ఎంత వేలు కొట్టగలిగావు? అని అడిగింది. వాడు దానికి జవాబుగా "ఈయన అడ్డొచ్చాడు. లేకుంటే ఈ పాటికి చెట్టు పడే యుండును" అన్నాడు అంటూ మరో దెబ్బ వేశాడు ఆ చెట్టు మొదట్ని. చెట్టు జలజలలాడుతూ మరో రెండు పువ్వులు రాల్చింది ఆ రెండు పువ్వులూ తాను ఏరుకొని ఆ యువతి, తన రెండు చెవుల రెండు కమ్మల్లోను పెట్టుక మురిసిపోతూ "మరో దెబ్బెయ్యరా!" అంది.

నేను తప్పుకున్నాను కాని ఆ మూడో దెబ్బకు చెట్టు చెట్టుకూలి ఎన్నో పువ్వులు విరజిమ్ముతూ పడింది ఆ యిరువురి మీద. "బాబోయ్!" అన్నారు ఇరువురూ కూడా ఒక ఎలుగున వాళ్ళమీద చెట్టూ చెట్టూ పడిందనుకొని ఏమిరా? ఏం జరిగింది?" అని అడిగాను. ఆ యిరువుర్నీ చీకట్లో రూపం పోల్చలేక పోయాను కాని గొంతుక లిద్దరివీ ఏకమైనట్లు పోల్చాను. వాళ్లిద్దరూ "మాకేం జరుగలేదు. మామీద పువ్వులే పడ్డాయి. మీకేమైనా అపాయం వాటిల్లిందేమో గాని?" అని అనుకుంటూ బుజాన్ని గునపమేసుకు వాడు, తట నెత్తి నేట్టుకు అదీ వెళ్లిపోయా.

—ఇక చీకటి ఒకటే మిగిలింది. చీకట్లో నేనూ ఆ పడిపోయిన చెట్టూ మిగిలాం. నేనూ వెళ్లిపోయాను మరి కొంచెం సేపులో. ఆ పడిపోయిన చెట్టు మాత్రమే మిగిలింది ఆ చీకట్లో మరింక!

"పడిపోయిన చెట్టు! అది చిగురించదా? మళ్ళీ వసంతానికైనా అది పూలను పూయదా?" ఇదీ నా ఆలోచన. కాని పురపాలక సంఘంవారు ఆ స్థలాన్ని యావత్తూనున్న సమస్థలం చేయడంలో, చెట్టును పువ్వుల్ని అగ్గిలో అంటించి, ఆ బూడిదను బోడి గోడల్ని అంతనూ ఒకే మట్టానికి తెచ్చి రస్తా చేశారు.

ఆ రస్తాయే నాటికీ పంపలో ప్రజకు కొత్తరస్తా అయింది. ★


కోకోకశాస్త్రము - పుస్తకం రు. 5/-

మీ అభిమాన సినీతారలు

20 ఫొటోలు రు. 2/- 100 ఫొటోలు రు 8/-

PARADISE AGENCY, Choolai Madras.



Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna at The Andhra Patrika. Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1. Editor S. Sambhu Prasad.